# Dr. Nethi Muralidhar, Managing Director, Apex Bank (TSCAB) bags Best Managing Director Award at National Level

The Banking Frontier Magazine is presenting awards to the best performing Banks at national level in various categories every year. For the financial year 2018-19, Dr. Nethi Muralidhar has bagged Best Managing Director award in State Co-operative Banks category. Further, Apex Bank has also bagged awards in Best HR Innovation and Technology excellence categories. Bagging three awards out of 300+ nominations is first of its kind. The awards were presented by Sri Govind Goude, Hon'ble Minister of Co-operation, State of Goa, in an event held on 19-09-2019 at Goa.

**Uploading the following image file beneath above text**



ఈనాడు
epaper.eenadu.net

**ఉత్తమ సహకార బ్యాంకు ఎండీగా నేతి మురళీధర్**

మురళీధర్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర సహకార బ్యాంకుల కేటగిరీలో తెలంగాణ రాష్ట్ర సహకార ఏపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) ఎండీ నేతి మురళీధర్ ఉత్తమ ఎండీగా అవార్డు దక్కించుకున్నారు. బ్యాంకింగ్ ఫ్రాంటియర్ ఏటా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే బ్యాంకులకు వివిధ కేటగిరీల్లో అవార్డులు ఇస్తోంది. గోవాలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో టెస్కాబ్ తరఫున ఎం.ఆర్.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు అవార్డులు అందుకున్నారు. 2018-19 ఏడాదికి రాష్ట్రాల సహకార బ్యాంకుల కేటగిరీలో దేశవ్యాప్తంగా 300కు పైగా నామినేషన్లు వచ్చాయి. ఇందులో టెస్కాబ్ ఎండీ ఉత్తమ ఎండీ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ మానవ వనరుల విధానం ఆవిష్కరణ, టెక్నాలజీ అమల్లోనూ టెస్కాబ్‌కు అవార్డులు లభించాయి. మూడు కేటగిరీల్లో అవార్డులు లభించడం అరుదైన విషయమని మురళీధర్ పేర్కొన్నారు.

Date : 21/09/2019 EditionName : GREATER HYDERABAD
PageNo : Page 16



**టెస్కాబ్ ఎండీ డాక్టర్ నేతి మురళీధర్‌కు ఉత్తమ ఎండీ పురస్కారం**

హెచ్చార్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ఎక్సలెన్స్ క్యాటగిరీలో అవార్డులు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బ్యాంకులకు 'బ్యాంకింగ్ ఫ్రాంటియర్' పత్రిక ప్రతి ఏడాది వివిధ క్యాటగిరీలలో ప్రదానంచేసే అవార్డుకు టెస్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నేతి మురళీధర్ ఎంపికయ్యారు. బెస్ట్ హెచ్చార్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ఎక్సలెన్స్ క్యాటగిరీలో కూడా అవార్డులు దక్కాయి. గురువారం గోవాలో ఆ రాష్ట్ర సహకారశాఖ మంత్రి గోవింద్‌గౌడే అవార్డులను ప్రదానం చేశారు. అనారోగ్యం కారణంగా డాక్టర్ మురళీధర్ అవార్డు కార్యక్రమానికి హాజరుకాలేకపోవడంతో ఆయన తరపున డైరెక్టర్ ఎమ్మార్ శ్రీనివాసరావు అవార్డును అందుకున్నారు. హెచ్చార్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ఎక్సలెన్స్ క్యాటగిరీలో అపెక్స్ బ్యాంక్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరావు అవార్డులను అందుకున్నారు.

నమస్తే తెలంగాణ Sat, 21 Septe https://epape



**'టెస్కాబ్'కు అవార్డుల పంట**

బ్యాంకింగ్ ఫ్రాంటియర్ ఏటా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన బ్యాంకులకు వివిధ కేటగిరిలో అవార్డులు ప్రదానం చేస్తుంటుంది. 2018-19 సంవత్సరానికి రాష్ట్ర సహకార బ్యాంకుల కేటగిరిలో అపెక్స్ బ్యాంకు( టెస్కాబ్) మూడు అవార్డులు దక్కించుకుంది. గోవాలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్ల కేటగిరిలో టెస్కాబ్ ఎండీ డాక్టర్ నేతి మురళీధర్ పురస్కారాన్ని అందుకున్నారు. బెస్ట్ హెచ్‌ఆర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఎక్సలెన్స్ కేటగిరిలోనూ బ్యాంకుకు రెండు అవార్డులు వచ్చాయి.



**నేతి మురళీధర్‌కు ఉత్తమ ఎండీ పురస్కారం**

సాక్షి, హైదరాబాద్: ఉత్తమ కేటగిరీల్లో అపెక్స్(టెస్కాబ్) మేనేజింగ్ డైరెక్టర్ నేతి మురళీధర్‌కు ఉత్తమ ఎండీ అవార్డు లభించింది. బ్యాంకింగ్ ఫ్రాంటియర్ పత్రిక ఏటా జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బ్యాంకులకు వివిధ కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేస్తుంది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర సహకార బ్యాంకుల కేటగిరీలో టెస్కాబ్ 3 అవార్డులను సొంతం చేసుకుంది. బెస్ట్ హెచ్‌ఆర్ ఇన్నోవేషన్, టెక్నాలజీ ఎక్సలెన్స్ కేటగిరీల్లోనూ అవార్డులు దక్కాయి. గురువారం గోవాలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో మురళీధర్ తరఫున ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీనివాసరావు అవార్డు అందుకున్నారు.

